రంజాన్ వేళలు

సోమవారం	మంగళవారం
ఇఫ్తార్ :	సహర్ :
సా. 6.36	ఉ. 4.42

దైవం నిషేధించిన వాటికి దూరంగా ఉండండి. మీరు వాటిని త్యజిస్తే మీకన్నా గొప్ప దైవభక్తులు మరొకరు ఉండరు.





'పార్లమెంట్' ఓటర్ల విలక్షణ తీర్పు

- నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రతీసారి భిన్నమైన ఫలితాలే
- ఇప్పటి వరకు 17 సార్లు ఎన్నికల నిర్వహణ
- ఎనిమిది దఫాలు ఇతర జిల్లాల వారికే అవకాశం
- ఒకే ఒకసారి ఎంపీగా మహిళను గెలిపించిన ఓటర్లు
- పద్దెనిమిదో సారి జరుగుతున్న ఎన్నికల్లో పోటీపడుతున్న స్థానిక అభ్యర్థులు

నిజామాబాద్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతీసారి ఓటర్లు విలక్షణ తీర్పును ఇస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర, దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిస్తున్నారు. తమకు నచ్చిన నేతనే ఎన్నుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలు మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన 17 ఎన్నికల్లో ఎనిమిది సార్లు ఇతర జిల్లాల వారిని ఎంపీలుగా గెలిపించారు. ఒకసారి ఇండిపెండెంట్‌ను ఎంపీగా గెలిపించగా ఒకసారి మహిళా అభ్యర్థిని పార్లమెంట్‌కు పంపారు. మొత్తంగా ఎనిమిదిసార్లు ఇతర జిల్లాల వారికి అవకాశం ఇవ్వగా, తొమ్మిది సార్లు స్థానికులను గెలిపించుకున్నారు. ప్రస్తుతం 18వ పార్లమెంట్ ఎన్నికలు జరుగుతుండగా ఈ దఫా పోటీలో మాత్రం స్థానికులే ఢీ కొంటున్నారు. ముగ్గురు సీనియర్ నేతలే ఈ దఫా పోటీ పడటంతో పాటు తమకు అవకాశం ఇవాలని ఓటర్లను కోరుతున్నారు.

నచ్చిన అభ్యర్థికే పట్టం

రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. జాతీయ స్థాయిలో ఆ పార్టీ అధికారంలోకి లేకున్నా తమకు నచ్చిన అభ్యర్థికి మాత్రమే ఓటును వేస్తున్నారు. పూర్తిగా రైతాంగం, మహిళలే ఎక్కువగా ఉన్న ఈ పార్లమెంట్‌లో ప్రతీసారి భిన్నమైన ఫలితాలే వస్తున్నాయి. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆయా పార్టీల గాడ్పు వీస్తున్నా కొన్నిసార్లు ప్రతికూల ఫలితాలను కూడా ఈ నియోజకవర్గ ప్రజలు ఇచ్చారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా పరిధిలో పార్లమెంట్ ఉన్నప్పుడే కాకుండా డీలిమిటేషన్ తర్వాత పార్లమెంట్ జగిత్యాల వరకు మారిన ఫలితాలు మాత్రం తమకు నచ్చిన విధంగానే ఓటర్లు కట్టబెడుతున్నారు.

1952 నుంచి ఎంపీ ఎన్నికలు

పార్లమెంట్ ఎన్నికలు మొదలైన 1952 నుంచి ఇప్పటి వరకు 17 ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 18వ పార్లమెంట్ ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఈ 17 ఎన్నికలను పరిశీలిస్తే ప్రతీసారి కొత్తవారికి అవకాశం ఇవ్వడంతో పాటు జిల్లా వాసి కాకున్నా తమకు నచ్చితే ఎంపీగా గెలిపించారు. పార్లమెంట్‌కు మూడుసార్లు వరకు పంపించిన చరిత్ర జిల్లా ఓటర్లకు ఉంది. నిజామాబాద్ పార్లమెంట్ నుంచి 1952, 57, 62 ఎన్నికల్లో హైదరాబాద్‌కు చెందిన హరీష్‌చంద్ర హెడను మూడు దఫాలు కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిపించి పార్లమెంట్‌కు పంపించారు. ఆయన జిల్లా వాసి కాకున్నా అవకాశం కల్పించారు. నిజామాబాద్ ప్రజలు మొదటిసారిగా జిల్లా వాసికి 1967లో అవకాశం కల్పించారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.నారాయణరెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థిపై గెలిపించారు. తమకు నచ్చితే ఏ పార్టీ లేకున్నా స్వతంత్రిని గెలిపించిన చరిత్ర నిజామాబాద్ ఓటర్లకు ఉంది. కరీంనగర్ జిల్లాకు చెందిన ఎం.రాంగోపాల్‌రెడ్డిని కూడా మూడు దఫాలు ఎంపీగా గెలిపించారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీలో సీనియర్ అధికారిగా పనిచేసిన కరీంనగర్ జిల్లా జగిత్యాల తాలుకాకు చెందిన ఎం.రాంగోపాల్‌రెడ్డి 1971, 77, 80లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయనను మూడు దఫాలు జిల్లా ప్రజలు గెలిపించారు. పార్లమెంట్‌కు పంపించారు. ఆయన తర్వాత లింగంపేటకు చెందిన జిల్లా అభ్యర్థి తాడూరి బాలాగౌడ్‌కు 1984, 89 ఎన్నికల్లో రెండు దఫాలు అవకాశం ఇచ్చారు. కాంగ్రెస్ తరఫున ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపించారు. జిల్లాకు చెందిన గడ్డం గంగారెడ్డిని తెలుగుదేశం తరఫున 1991లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించారు. ఆ తర్వాత 1996లో జరిగిన ఎన్నికల్లో ఎన్ఆర్ఐ, జిల్లావాసి గడ్డం ఆత్మచరణ్‌రెడ్డిని కాంగ్రెస్ తరఫున ఎంపీగా గెలిపించారు. ఆ తర్వాత రెండేళ్లకే వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 1998లో గడ్డం గంగారెడ్డిని మరో దఫా టీడీపీ నుంచి ఎంపీగా పట్టం గట్టారు. అది సంవత్సరం పాటే పార్లమెంట్ కొనసాగగా మళ్లీ 1999లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయనకు జిల్లా ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించారు. పరిస్థితులు మారడం ఆ తర్వాత 2004లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్ఆర్ఐ, హైదరాబాద్ వాసి మధుయాష్కీగౌడ్‌ను కాంగ్రెస్ తరఫున ఎంపీగా గెలిపించారు. ఆ తర్వాత 2009లో జరిగిన ఎన్నికల్లోనూ రెండవ దఫా ఆయనకే కాంగ్రెస్ తరఫున జిల్లా వాసులు పట్టం కట్టారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన 2014 పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాకు చెందిన కల్వకుంట్ల కవితకు ఓటర్లు మద్దతు పలికారు. ఆమెను ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపించారు. గత పార్లమెంట్ ఎన్నికలు 2019లో జరగగా బీజేపీ తరఫున ధర్మపురి అర్వింద్‌ను ఎంపీగా గెలిపించారు.

ఎనిమిది దఫాలు ఇతర జిల్లాల వాసులకు అవకాశం

నిజామాబాద్ ప్రజలు ఎనిమిది దఫాలు ఇతర జిల్లాల వాసులకు అవకాశం కల్పించారు. హైదరాబాద్‌కు చెందిన హరీష్‌చంద్ర హెడకు మూడు దఫాలు అవకాశం ఇవ్వగా, కరీంనగర్‌కు చెందిన రాంగోపాల్‌రెడ్డికి మూడు సార్లు అవకాశం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన మధుయాష్కీగౌడ్‌కు రెండు దఫాలు ఎంపీగా గెలిపించారు. మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఒకేఒకసారి అవకాశాన్ని ఇచ్చారు. జిల్లా కోడలైన కవితను ఎంపీగా గెలిపించారు. ఇప్పటి వరకు జరిగిన 17 ఎన్నికల్లో 16 దఫాలు పురుషులే ఎంపీగా ప్రాతినిధ్యం వహించగా ఒకేఒకసారి మహిళకు అవకాశం వచ్చింది. పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి మహిళ జనాభాతో పాటు ఓటర్లు ఎక్కువగా ఉన్న జిల్లాకు మాత్రం ఒకసారి వారికి అవకాశం పార్టీలు కల్పించాయి. ఈ దఫా 18వ సారి జరుగుతున్న ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మూడు ప్రధాన పార్టీలు పురుషులకే అవకాశం ఇచ్చాయి. కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి, బీజేపీ తరఫున సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్, బీఆర్ఎస్ తరఫున బాజిరెడ్డి గోవర్ధన్ పోటీ చేస్తున్నారు. ముగ్గురు అభ్యర్థులు పలు అంశాలను తమ ఎజెండాగా చేసుకొని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

11 సార్లు కాంగ్రెస్ అభ్యర్థులకు అవకాశం

నిజామాబాద్ ప్రజలు తమకు నచ్చితే ఏ అభ్యర్థికైనా పట్టం కట్టి గెలిపించడంతో పాటు పార్లమెంట్‌కు పంపిస్తున్నారు. రైతులు ఎక్కువగా ఉండటంతో పాటు రాష్ట్రస్థాయిలోనే వ్యవసాయానికి పేరెన్నికగన్న ఈ జిల్లాలో ప్రతిసారి భిన్నమైన ఫలితాలనే ఇస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన 17 ఎన్నికల్లో జిల్లా ఓటర్లు 11 సార్లు కాంగ్రెస్ అభ్యర్థులకు అవకాశం కల్పించారు. వారిని గెలిపించి పార్లమెంట్‌కు పంపించారు. టీడీపీ అభ్యర్థులకు మూడు సార్లు, స్వతంత్ర అభ్యర్థికి ఒకసారి, బీఆర్ఎస్ అభ్యర్థికి ఒకసారి, బీజేపీ అభ్యర్థికి ఒకసారి అవకాశాన్ని కల్పించారు. ప్రధానంగా ప్రతి ఎన్నికల్లో పోటీలో ఉండే అభ్యర్థులు, పార్టీలు ప్రకటించే ఎజెండాలను బట్టే ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేస్తున్నారు.



మనోజ్ కుమార్ (ఫైల్) మనోజ్ రెడ్డి (ఫైల్)

యువకుల మృతదేహాలు

చెరువులో పడి ఇద్దరు యువకుల మృతి

- తామర పువ్వుల కోసం వెళ్లి మృత్యు ఒడిలోకి
- యువకుల మృతితో సాలూర క్యాంపులో విషాద ఛాయలు

బోధన్ రూరల్, ఏప్రిల్ 7: సాలూర మండలంలోని సాలూర క్యాంపు గ్రామంలో ఇద్దరు యువకులు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన గోరంట్ల మనోజ్ కుమార్, (19) గాదె మనోజ్ రెడ్డిలు(23) ఇద్దరు కలిసి శనివారం సాయంత్రం కుమ్మన్‌పల్లి గ్రామం వైపు నడుచుకుంటూ వెళ్లారు. అలా వెళ్లిన యువకులు రాత్రివరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఇరువురి కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టారు. ఆదివారం ఉదయం కుమ్మన్‌పల్లి చెరువు దగ్గర స్థానికులకు చెరువు కట్టపై ఉన్న తామర పువ్వులు, చెప్పులు కనిపించాయి. దీంతో వారు చెరువులోకి చూడగా రెండు మృతదేహాలు నీటిలో తేలి ఉండటాన్ని గమనించి గ్రామస్థులకు సమాచారం అందించారు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గజ ఈత గాళ్ల సహాయంతో మృతదేహాలను బయటకు తీయించారు. అనంతరం బోధన్ రూరల్ ఎస్సై మాట్లాడుతూ.. సాలూర క్యాంపు గ్రామానికి చెందిన గోరంట్ల మనోజ్ కుమార్, గాదె మనోజ్ రెడ్డిలు శనివారం సాయంత్రం ఇద్దరూ కలిసి కుమ్మన్‌పల్లి వైపు కాలినడకకు వెళుతూ దారిలోని కుమ్మన్‌పల్లి పెద్ద చెరువులో ఉన్న తామర పువ్వులను కోసి ఒడ్డుకు వచ్చారని తెలిపారు. అనంతరం కాల్లు కడుక్కునే క్రమంలో ఒకరు కాలు జారి చెరువులో పడగా, మరొకరు అతనిని కాపాడబోయి ఇద్దరు చెరువులో పడి పోయారన్నారు. ఇరువురికి ఈత రాకపోవడంతో మృతి చెందారని ఎస్సై నాగనాథ్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

- గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు

ఇద్దరు స్నేహితులు మనోజ్ కుమార్, మనోజ్ రెడ్డిలు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గోరంట్ల మనోజ్ కుమార్ బోధన్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇతని తండ్రి ఆనంద్ మృతి చెందడంతో తల్లి మమత తన కొడుకును, కూతురును చదివిస్తోంది. మరో విద్యార్థి గాదె మనోజ్ రెడ్డి హైదరాబాదులో ఫాస్టర్ కోర్సు నేర్చుకుంటున్నాడు. నాలుగు రోజుల క్రితం సెలవులపై గ్రామానికి వచ్చాడు. సుధాకర్ రెడ్డి, విజయ దంపతులకు మొదట కుమారుడు ఆ తర్వాత కవలలు. కవలలో చిన్నవాడు మనోజ్ రెడ్డి. కవలలో ఒకరు మృతి చెందడంతో అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.



● బోధన్, ఊటప్‌పల్లి రహదారిపై ధాన్యం ఇలా..



రైతులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

రోడ్లపైనే ధాన్యం రాశులు

- ధాన్యం ఆరబోతతో తరచూ ప్రమాదాలు
- రోడ్లపైన కిలోమీటర్ల మేర ధాన్యం కుప్పలు
- రైతులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

బోధన్ రూరల్, ఏప్రిల్ 7: జిల్లాలో వరి కోతలు ఊపందుకోవడంతో రోడ్డు ప్రమాదాల ప్రమాద ఘంటికలు చోటు చేసుకుంటున్నాయి. రైతులు కోసిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబోస్తుండడం, రోడ్లకు ఇరువైపులా ధాన్యం రాశులు కుప్పలు తెప్పలుగా పేరుకపోవడం ప్రమాదాలను హెచ్చరిస్తున్నాయి. రోడ్లపై ధాన్యం రాశులతో వాహనదారులు జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పగటి వేళ, రాత్రి వేళ వాహనాలపై వేగంగా వెళ్లే వారు ఇక జాగ్రత్తగా ప్రయాణాలను సాగించాల్సి ఉంది. లేనట్లు అయితే ప్రాణాలు హరి అనే ప్రమాదం ఉంది. ఇప్పటికే రోడ్లపై ధాన్యం ఆరబోతలతో రోడ్డు ప్రమాదాలు మొదలయ్యాయి. ప్రతియేటా వానకాలం, ఎండా కాలం ధాన్యం కోతలు మొదలై అమ్మకాలు ముగిసే వరకు రోడ్డు ప్రమాదాలు జిల్లా వ్యాప్తంగా చోటుచేసుకుంటుండడం పలుచోట్ల ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతూనే ఉంటాయి. ఇక రోడ్డు ప్రమాదాలలో కాళ్లు చేతులు విరిగి అరచేతిలో ప్రాణాలతో బయట పడ్డ వారి సంఖ్య చెప్పనక్కర్లేదు. మళ్లీ ధాన్యం కోతల సీజన్ మొదలు కావడంతో రోడ్ల పైకి ధాన్యం రాశులు వచ్చిపడుతున్నాయి. రైతులు ప్రత్యామ్నాయం లేక ధాన్యం ఆరబోతను రోడ్లపైనే చేపడుతుండడంతో వాహనదారులు జాగ్రత్తగా రాకపోకలు సాగించాల్సి ఉంది. రాత్రి వేళా అయితే మరి జాగ్రత్తగా ప్రయాణాలు చేయాల్సి ఉంది. రైతులు ధాన్యం ఆరబోసి సాయంత్రం వేళా వాటిని కుప్పలుగా మార్చి ఆ కుప్పలకు అడ్డుగా రాళ్లను ఉంచుతుండడం ఈ రాళ్లతో ద్విచక్ర వాహనదారులకు, ఇతర వాహనదారులకు ప్రమాదాలు జరుగుతుండడం పరిపాటిగా మారింది. ధాన్యం కుప్పల పక్కనే రైతులు పెట్టే రాళ్ల వాహనదారుల పాలిట యమకింకరులుగా మారుతున్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు..

● శ్రీనివాస్ (ఏసీపీ బోధన్)

రోడ్లపై రైతులు ధాన్యాన్ని ఆరబోయవద్దు. పంట పొలాలు, ఖాళీ స్థలాలు, క్రీడాప్రాంగణాల్లో ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి. రోడ్డు ప్రమాదాలు జరిగితే సంబంధిత వ్యక్తులపై కేసులు తప్పవు. ఇప్పటికే రైతులతో మాట్లాడి అవగాహన కల్పిస్తున్నాం. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల పోలీసు సిబ్బందిని పెట్రోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేశాం.

కిలోమీటర్ల పొడవునా రాశులు

వరికోతలు ముమ్మరం కావడం యంత్రాలతో వరి కోతలు వేగంగా కొనసాగుతుండడంతో రైతులు ధాన్యం రాశులను రోడ్ల పైకి చేర్చి ఆరబెడుతున్నారు. బోధన్ డివిజన్, జిల్లా పరిధిలో ప్రధాన రహదారులు మొదలుకొని గ్రామీణ ప్రాంతాల రోడ్ల వరకు ఎటు చూసినా కిలోమీటర్ల మేర ఆరబోసిన ధాన్యం రాశులే కనిపిస్తున్నాయి. బాన్సువాడ నుంచి నిజామాబాద్ వెళ్లే రహదారి పొడవునా వర్ని, చందూరు, మోస్రా, నాగారం వరకు ధాన్యం రాశులు రోడ్ల పైనే కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. బోధన్ నుంచి నిజామాబాద్ వెళ్లే రహదారి పొడవునా ధాన్యం రాశులే ఉన్నాయి. బోధన్ నుంచి రెంజల్, బోధన్ నుంచి రుద్రూరు, కోటగిరి, బీర్కూర్ వెళ్లే దారులు, బోధన్ నుంచి సాలూర వెళ్లే దారుల పొడవునా ధాన్యం కుప్పలు పేరుకపోయాయి. గత పది రోజులుగా వరికోతలు ఊపందుకోవడం, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఇప్పుడిప్పుడే ప్రారంభం అవుతుండడంతో ధాన్యం రాశులు రహదారుల పొడవునా దర్శనమిస్తున్నాయి. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అవుతే రోడ్లపైన ధాన్యం రాశులు తగ్గే అవకాశం ఉంది. ఏప్రిల్, మే మా సాలు రోడ్లపై ధాన్యం రాశులు తప్పనిసరి ఉండే అవ కాశం ఉంది. కిలోమీటర్ల పొడవునా ఉండే ఆరబోసిన ధాన్యం, ధాన్యం రాశుల పట్ల వాహనదారులే జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

ప్రమాదకరంగా బావులు



మెండోర నుంచి సావెల్‌కు వెళ్లే దారిలో రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఉన్న బావి

- మెండోర మండలంలో 20పైగా రోడ్డు పక్కనే ప్రమాదకర బావులు
- వెంటనే పూడ్చాలని వాహనదారుల డిమాండ్
- పట్టించుకోని సంబంధిత అధికారులు

మెండోర, ఏప్రిల్ 7: మండలంలోని రోడ్ల పక్కన ప్రమాదకరంగా బావులు దర్శనమిస్తున్నాయి. బుస్సాపూర్ జాతీయరహదారి నుంచి మెండోర మండల కేంద్రానికి వచ్చే రోడ్డు పక్కనే ఆరు, మెండోర, సావెల్ మధ్యలో నాలుగు, కోడిచర్ల, మెండోర మధ్యలో మూడు, ముప్కాల్, మెండోర మధ్య ఆరు ఇలా మండలాలంలో 20కి పైగా అతి ప్రమాదకరమైన బావులు ఉన్నాయి. అయినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ప్రాణాలు పోతేగాని అధికార యంత్రాంగం పట్టించుకోరా? అని వాహనదారులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో మెండోర మండలంలో ఇలాంటి రోడ్డు పక్కనే బావిలో ఆటో బోల్తాపడి అనేక ప్రాణాలు కోల్పోయిన కానీ ఇప్పటికీ రోడ్డు పక్కనే ఉన్న బావుల పూడ్చివేతకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. మండల కేంద్రానికి ఏదో ఒక్క జిల్లా అధికారులు వస్తూ వెళ్తుంటారు. కానీ ప్రమాదకర బావులపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. దినపత్రికల్లో ప్రమాదకర బావుల విషయంపై పలు కథనాలు వస్తున్న కానీ అధికార యంత్రాంగం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహారి స్తోందని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. బుస్సాపూర్ వద్ద రోడ్డు పక్కనే బావి ఉంది ఆ బావి పూడ్చేస్తేనే డబుల్‌రోడ్డు పోయవచ్చు. కానీ ఆ బావి పూడ్చకుండానే మలుపు తిప్పి రోడ్డు వేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. మెండోర వద్ద రోడ్డుకు మీటర దూరంలో ప్రమాద కరబావి ఉందని అధికారులకు తెలిసినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకుంటాలేరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకర బావులను పూడ్చాలని, అనుకోని ఘటనలు జరిగితే అధికారులే బాధ్యత వహించాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

ఇసుక తవ్వకాలపై తొలగిన ఆంక్షలు

- కొత్త భవన నిర్మాణాలకు ఇక ఉచితంగానే ఇసుక
- ప్రభుత్వ నిర్ణయం మేరకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్



నిజామాబాద్, ఏప్రిల్ 7 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఇసుక తవ్వకాలపై అంక్షలు తొలిగాయి. ఇప్పటి వరకు వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్న జిల్లా వాసులకు ప్రభుత్వం ఊరట కలిగే నిర్ణయం తీసుకుంది. గ్రామాలు, పట్టణాల్లో ఇళ్ల నిర్మాణంతో పాటు ఇతర నిర్మాణాలు చేసుకునే వారికి ఉచితంగానే ఇసుక సరఫరాకు అనుమతులు ఇవ్వనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు అన్ని గ్రామాల కార్యదర్శులకు పంపించారు. ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు వచ్చిన వారికి ఇసుక తెచ్చుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశాలను ఇచ్చారు. జిల్లాలోని 18 ఇసుక రీచ్‌లను గుర్తించడంతో పాటు వాటిలో తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

మంజీరాలో తవ్వకాలు అనుమతులు లేవు

జిల్లాలో మంజీరాతో పాటు వాగుల్లో ఇసుక ఉన్నా తవ్వకాలకు అనుమతులను ఇవ్వలేదు. ప్రభుత్వ అవసరాల కోసం మాత్రమే కొన్ని రీచ్‌లలో తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు. జిల్లాలో ఇసుక తగినంత ఉన్న తవ్వకాలకు అనుమతులు ఇవ్వకపోవడంతో నిర్మాణం చేసే వారిపై ఇసుక భారం ఎక్కువగా పడింది. ప్రభుత్వ అవసరాల పేరుమీద తవ్వకాలకు అనుమతులు ఇచ్చిన అక్రమ మార్గంలో ఎక్కువ మంది తవ్వకాలను చేపట్టారు. భారీ ఎత్తున అక్రమ రవాణా చేసి డబ్బులు దండిగా వసూలు చేశారు. ఎక్కువ మొత్తంలో ఇసుక తరలించి డబ్బులను సంపాదించారు. ఇసుక ప్రతి ఒక్కరికి తప్పనిసరి కావడంతో చాలా మంది తెచ్చుకునేందుకు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అనుమతులు ఇవ్వకపోవడం వల్ల అక్రమ తవ్వకాలు కూడా భారీగా పెరిగిపోయాయి. రాత్రివేళలో తవ్వకాలు జరుపుతూ ఇతర ప్రాంతాలకు ఈ ఇసుకను వాహనాల ద్వారా చేరవేశారు. ఈ విషయాలన్నీ పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక అవసారల కోసం ఇసుకను ఉచితంగానే తవ్వుకునేందుకు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించింది. ఆదేశాలను జారీ చేసింది. ఆ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ కూడా ఇసుకను వాడుకునేందుకు అనుమతులను ఇవ్వాలని కార్యదర్శులకు, తహసీల్దార్లకు ఆదేశాలను జారీ చేశారు. గ్రామ పంచాయతీల పరిధిలో నూతనంగా ఇండ్ల నిర్మాణాలు చేసేవారికి అనుమతులనుబట్టి కార్యదర్శులు అవకాశం ఇవ్వాలని కోరారు. ఆ ఇంటికి అవసరమైన ఇసుక ఎంత పడుతుందో అంతకు తెచ్చుకునేందుకు అనుమతులు జారీ చేయాలని కార్యదర్శులను కోరారు. అన్ని మండలాల పరిధిలో ఇసుక లేకపోవడం వల్ల జిల్లాలోని 18 ప్రాంతాల్లో వాగులను గుర్తించి వాటిలో తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆయా మండలాల తహసీల్దార్లకు కూడా ఆదేశాలను జారీ చేశారు. ఇండ్లు నిర్మాణం చేస్తున్నట్లు గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు ఉంటేనే ఇసుక తరలింపునకు అవకాశం ఇస్తారు.

అక్రమ రవాణాపై కఠిన చర్యలు

ఈ అనుమతుల పేరుమీద ఉచితంగా ఇసుకను తీసుకొని అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం జిల్లాలో కొత్తగా ఇండ్ల నిర్మాణం చేసుకునే వారికి జిల్లాలోని వాగుల నుంచే ఇసుకను తీసుకునేందుకు అధికారులు అవకాశం కల్పించనున్నారు. ఇప్పటి వరకు ఇసుకతో పాటు వాహనాల చార్జీ కూడా డబ్బులు చెల్లించిన నిర్మాణదారులు ప్రస్తుతం వాహన ఖర్చు పెట్టుకుంటే ఇసుక వచ్చే అవకాశం ఉంది. ఇసుక భారం కూడా భవన నిర్మాణం దారులకు తగ్గనుంది. జిల్లాలో ఇండ్ల నిర్మాణం కోసం ఉచితంగానే ఇసుకను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల పరిధిలో ఇండ్ల నిర్మాణం చేసేవారు కార్యదర్శులను సంప్రదిస్తే అనుమతులను జారీ చేస్తారని తెలిపారు.


తొర్లికొండలో నూతన వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి విరాళాలు

జక్రాన్‌పల్లి, ఏప్రిల్ 7: మండలంలోని తొర్లికొండ గ్రామంలో కొండపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులు, గ్రామస్థులు భారీగా విరాళాలు అందజేశారు. ఆదివారం గ్రామంలో ఆలయ కమిటీ సభ్యులు ఇంటింటికీ వెళ్లగా భక్తులు, గ్రామస్థులు ఈ విరాళాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీభ్యులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



విరాళాలు అందజేస్తున్న తొర్లికొండ గ్రామస్థులు

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50, 4.00,4.10,7.15,7.35,10.40,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 9.55,1.20,4.05,7.45,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.35,11.45,1.00,4.15,4.45,7.25,10.50
PVR గలేరియా - పంజాగుట్ట 9.35,11.20,1.00,4.15, 4.55,7.25,7.40,10.50
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50, 6.50,7.15,10.20,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,11.00,1.10,4.30,7.50,10.10,11.10
సుధా - శాలిబండ 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.55,1.20,4.05,7.45,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.00,11.00,12.15,3.30, 5.00,6.45,9.30,10.00,11.00
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 7.00,7.30,8.00,9.00, 10.15,11.15,1.30,2.45, 4.45,8.00,10.45,11.15
స్కైమాల్ - సనత్‌నగర్

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	మీరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మీరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మీరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR అత్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఎస్ఐ నోము - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
NOX ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15
సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

SHIVA SAI FILMS 9030161717

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల




ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	PVR అత్రియమ్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	PVR ఎస్ఐ నోము - మల్లాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

PVR ఎస్ఐ - వరంగల్	PVR సినిమాస్ - అర్మూర్	శ్రీనివాస 70 - కర్నూల్	శివం 70 - సారపాక	తిరుమల 70 - గజ్వేల్
శ్రీదేవి - హన్మకొండ	తిరుమల - మహబూబ్‌నగర్	వెంకటేశ్వర 70 - తూప్రాన్	లక్ష్మి - ములుగు	హరిహర 70 - బిచ్కుంద
శ్రీనివాస - కరీంనగర్	శ్రీనివాస 70 - నర్సాపూర్	రుణీచ 70 - కారపల్లి	శ్రీనివాస 70 - ఆమంగల్	కృష్ణ టాకీస్ - నందిపేట
గీతా - నిజామాబాద్	రంగ 70 ఎ/సి - వనపర్తి	వెంకటరామ 70 - తల్లాడ	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటేశ్వర 70 - కోదాడ
PVR వీజేమాల్ - నిజామాబాద్	భువనేశ్వరి 70 - విజా	లక్ష్మి 70 - దోర్నకల్	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659


A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am	తారకరామ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం 4.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినిమాస్ - ఆర్.సి.పురం
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్


GLOBAL CINEMAS RELEASE

PVR ఎస్ఐ - వరంగల్	SVC గోల్డ్ - మంచిర్యాల	నటరాజ్ - నిజామాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ	SVC మల్టీప్లెక్స్ - గద్వాల్	PVR జెఆర్‌మాల్ - ఆర్మూర్	శాంతమహల్ - ఆందూర్
శ్రీనివాస 70 - ఖమ్మం	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	GHR సినిమా - కోదాడ	ఊర్వశి - గోదావరిఖని
శివ 70 - కరీంనగర్	PVR వేణు - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట	విష్వరూప - కొత్తగూడెం
			మరియు సినిమాస్ - రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి

మలయాళంలో 200 కోట్లు సాధించిన



సంధ్య 70- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్ సుఖ్ నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంబలి 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00
PVR ఆర్.కె. - బంజారాహిల్స్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00,10.50
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35,7.55,10.50
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,7.30,10.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30
సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40
సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నేడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

● పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి రాక... ఇఫ్తార్ విందు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల దృశ్యం

బోధన్ రూరల్, ఏప్రిల్ 7: బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రానున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఏఆర్ గార్డెన్‌లో కార్యకర్తల సమావేశంలో పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలు ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలతో మాట్లాడుతారని తెలిపారు. అనంతరం అప్నా ఫంక్షన్ హాలులో సాయంత్రం ఆరు గంటలకు నియోజకవర్గ మైనార్టీ నాయకులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మైనార్టీలు పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినుద్దీన్, హరికాంత్ చారీ, మండల అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, శరత్ రెడ్డి, దాము, ఖలీం, షర్ఫొద్దీన్, తలారి నవీన్‌లతో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

● హాజరుకానున్న ఎమ్మెల్యే,
మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, ఎంపీ అభ్యర్థి

ధర్పల్లి, ఏప్రిల్ 7: మండల కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్ తెలిపారు. ఈ సమావేశానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నగేష్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు. ఉదయం 11గంటలకు మండల కేంద్రంలోగల మున్నూరుకాపు కళ్యాణ మండపంలో జరిగే ఈ ఆత్మీయ సమ్మేళానికి మండలంలోని అన్ని గ్రామ శాఖల అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు, పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు.

దాన ధర్మాలకు ప్రతీక రంజాన్ మాసం

● స్తోమత కలిగిన ప్రతిఒక్క ముస్లింపై జకాత్ నిరేశించబడింది

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 7: దానధర్మాల ద్వార నిరుపేదలను ఆదుకునేందుకు పవిత్రరమజాన్ మాసంలో ఇస్లాంమతం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తుంది. కల్మాచదవడం ఐదుపూటల నమాజ్‌చేయడం, రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలు పాటించడం జీవిత కాలంలో ఒక్కసారైన హజ్‌యాత్ర చేయడం తప్పనిసరిగా నిర్ధేశించిన అల్లాహ్ నీవు సంపాదించుకున్న ఆదాయంలో మిగులు ఆదాయంలో రెండున్నర శాతం నిరుపేదలకు జకాత్ రూపంలో దానంచేయడం కూడ అల్లాహ్ తప్పనిసరి అంశాల్లో చేర్చారు. దివ్యఖురాన్ నిర్ధేశించిన ఐదు అంశాలకు కట్టుబడి ఉండడానికి ముస్లీంలు ప్రవక్త (మహమ్మద్ సల్లెఅలైహి వసల్లం) అదేశాలను తూచాతప్పక ఆచరిస్తారు. ఇందులో భాగంగానే రంజాన్ మాసం దాన ధర్మాలకుప్రతీకగా నిలుస్తోంది.

● జకాత్‌అంటే..

ఇస్లాంమతంలో పాటించాల్సిన ఐదు అంశాల్లో జకాత్ ఒకటి. స్తోమత కలిగిన ఏ ఒక్క ముస్లీంకు జకాత్ నుంచి మినహాయింపు ఉండదు. పేదరికంలో ఉన్నవారు ఏ ఒక్కరు కూడ ఆకలితో అలమటించే దుస్థితి రాకూడదన్నదే దీని ముఖ్య ఉద్దేశం. సమాజంలో పేద ధనిక అనే అంతరాన్ని తగ్గించడమే జకాత్ ముఖ్యఉద్దేశమని పవిత్ర మత గ్రంథం దివ్యఖురాన్ బోధిస్తుంది.

● జకాత్ విధివిధానాలు

స్తోమత కలిగిన ప్రతి ముస్లీం జకాత్ కడు నిరుపేదలకు దానం చేయాల్సిందే తన దగ్గర 7 తులాల బంగారం, 52.5 తులాల వెండి లేదా అంతే విలువకలిగిన అస్థి ఉన్నా తప్పనిసరి జకాత్ కు అర్హులవుతారు. ఇప్పటి మార్కెట్ ధరలెక్కన రెండున్నరశాతం డబ్బులు పేదలకు దానంచేయాలన్నది దివ్యఖురాన్‌లో చేప్పబడింది.

● జకాత్ ఎవరికి ఇవ్వాలి : షేఖ్ అహ్మద్ పాషా కమ్మర్‌పల్లి

జకాత్ రూపంలో దాన, ధర్మాలు చేయడానికికూడ అల్లాహ్ ఖురాన్ ల్లో కొన్ని షరతులువిధించాడు. దంపతులు ఇద్దరుకూడ సంపాదన పరులైతే వారిద్దరుకూడ తమమిగులు ఆదాయంలో రెండున్నర శాతం దానం చేయాలని సూచించాడు. జకాత్ ఇచ్చే వ్యక్తియెక్క ముందు మూడు తరాలు, వెనకమూడు తరాల సంబధికులు జకాత్ పొందడానికి అనర్హులు. నిరుపేదలు, అనాధశరణయాలు, రక్తసంబంధీకులు కాకుండా దారిద్ర్యరేఖకు దిగువన ఉండి, ఆర్థిక ఇబ్బందుల్లో గడుపుతున్న కుటుంబాలకు మాత్రమే జకాత్ రూపంలో దానం చేయాలి రంజాన్ మాసంలో నిరుపేదవారికి ఇస్తే వారుకూడ అందరితో సమానంగా పండగను జరుపుకుంటారని దీని ముఖ్యోద్దేశం. మామూలు రోజుల్లో దానాలకన్న రంజాన్ మాసంలో దానం 70 రెట్ల పుణ్యాలభిస్తోందని మహమ్మద్ ప్రవక్త ఆదేశం.

విలువలతోనే మానవజాతి మనుగడ



గ్రామంలో పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు

ధర్పల్లి, ఏప్రిల్ 7: విలువలతోనే మానవజాతి మనుగడ జరుగుతుందని జిల్లా సత్యసాయి కోఆర్డినేటర్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం మండలంలోని దుబ్బాక గ్రామంలో మానవ జీవితలక్ష్యం అనే కార్యక్రమంపై వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామంలో సత్యసాయి పల్లకీసేవను నిర్వహించారు. ధ్వజారోహణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరిపారు. అనంతరం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి సాయి కీర్తనలు, భజనలు చేశారు. ఈసందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మికను అలవర్చుకోవాలని సూచించారు. ఆధ్యాత్మిక వల్లే సంఘంలో విలువలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆధ్యాత్మిక విభాగం మహిళా కోఆర్డినేటర్ కుసుమ, జిల్లా సత్యసాయి సేవాసంస్థల అధ్యక్షులు శ్రీనివాస్, స్టేట్ కోఆర్డినేటర్ ప్రవీణ్, జిల్లా బాలవికాస్ ఇన్‌చార్జి మంజుల, శంకర్, పుష్పలత, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ట్రాక్టర్ ఢీ

● యువకుని మృతి

రుద్రూరు, ఏప్రిల్ 7: ద్విచక్ర వాహనం, ట్రాక్టర్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ అప్పారావు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రుద్రూరు మండలంలోని రాయకూర్ గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాంత్ (25) అనే యువకుడు మృతి చెందాడు. బోధన్ నుంచి ద్విచక్ర వాహనంపై శ్రీకాంత్ రాయకూర్ వైపు వెళుతుండగా రాయకూర్ నుంచి బోధన్ వైపు వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పనికిరాని స్థలం పంచాయతీలకు అప్పగింత



ఏఆర్పీ గ్రామంలో అక్రమంగా వెలసిన లే అవుట్ దృశ్యం

● లే అవుట్లలో పంచాయితీ స్థలంపై ప్రజల అభ్యంతరం.
● ప్రభుత్వ నిర్మాణాలు చేపట్టేదెట్లా ● నాన్ లేఅవుట్ల సంగతేమిటి

ఎడపల్లి, ఏప్రిల్ 7: ఎడపల్లి మండలం బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై నట్టనడుమ ఉంది. ఇరు పట్టణాల ప్రజలు ఈ ప్రాంతంలో ప్రభుత్వ లేఅవుట్, నాన్ లేఅవుట్‌లలో స్థలాలు కొనుగోళ్లు చేపడుతున్నారు. ఇట్టి లేఅవుట్ స్థలాల్లో ప్రభుత్వ నిభందనల ప్రకారం కొంత స్థలాన్ని గ్రామ పంచాయితీకి కేటాయించాల్సి ఉంటుంది. కేటాయించిన స్థలంలో స్థానిక ప్రజల అవసరాల నిమిత్తం తాగునీటి ట్యాంక్ కాని, అంగన్‌వాడి, పాఠశాల భవనాలు కాని, ఇలా ఏదైనా ప్రభుత్వ పరమైన నిర్మాణాలకు ఈ స్థలం వినియోగించాల్సి ఉంటుంది. అయితే పంచాయతీలకు అప్పగించిన లేఅవుట్ స్థలాల భూములలో ఇచ్చిన స్థలం ఎందుకు పనికి రాకుండా ఇష్టారాజ్యంగా ఉంది. దీనిపై స్థానిక లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు, గ్రామాల ప్రజలు పలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

● ప్రశ్నించేవారు కరువు:

లేఅవుట్ లేని స్థలాల్లో ఇష్టారాజ్యంగా క్రయవిక్రయాలు కొనసాగుతున్న పట్టించుకోని పంచాయతీ గతపాలకవర్గం, ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం సక్రమంగా చేపట్టిన లేఅవుట్లలో పంచాయతీలకు పనికివచ్చే స్థలాన్ని అయినా తీసుకోవడంలో ఎందుకు ఆసక్తి చూపడంలేదని స్థల కొనుగోలు దారులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ప్రజాప్రతినిధుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా కూడా తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

● అంతా మాఇష్టం

ఎడపల్లి మండలంలో ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న అక్రమ, సక్రమ లేఅవుట్ స్థలాల నిర్వాహకులు, యజమానులు, కొనుగోలు చేసిన స్థల యజమానులు, పాలకులు, అధికారులు ప్రభుత్వ నిభందనలను గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా అంతా మాఇష్టం అన్న చందంగా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది.

● హద్దులు హుష్‌కాకి

ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్లలో పంచాయతీలకు ఇచ్చిన స్థలానికి పంచాయతీ గతపాలకవర్గం, అధికారులు హద్దులు ఏర్పాటు చేయకపోవడం వెనుక దాగిఉన్న ఆంతర్యం ఏమిటో అంతు చిక్కడంలేదు. దీంతో అవి రోజురోజుకు కబ్జాలకు గురవుతున్నాయి. ఈ తతంగం ఎక్కువగా ఎడపల్లి, జానకంపేట్, ఏఆర్పీ క్యాంప్, నెహ్రూ నగర్ గ్రామాలలో వెలుగు చూస్తూనే ఉన్న అక్కడి నేతలు, అధికారులు నోరు మెదపక పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా మండలంలోని సుమారు 50కి పైగా సక్రమ, అక్రమ లేఅవుట్లు కొనసాగుతున్న వాటిపై పూర్తిస్థాయి నిఘాపెట్టి సక్రమ లేఅవుట్లలో హద్దులతో కూడిన పంచాయతీ స్థలాన్ని ఏర్పాటు చేసుకోవడం, అక్రమ లేఅవుట్ స్థలాలలో కొనసాగుతున్న పనులను అధికారికంగాఅడ్డగించడం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ఎడపల్లి పంచాయతీకి ఇచ్చిన స్థలం ఇదే..

● ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తప్పవు: ఎంపీవో

ఈ విషయంపై ఆంధ్రజ్యోతి మండల పంచాయతీ అధికారిని వివరణ కోరగా మండలంలో కొనసాగుతున్న అక్రమ లేఅవుట్లపై తమకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని మండల పంచాయతీ అధికారి సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఒకవేళ ఏదైనా అభ్యంతరాలు ఉండి ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని తెలిపారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని టౌన్‌ప్లానింగ్ అధికారులకు నివేదికలో ఇచ్చిన స్థలమే మండల గ్రామ పంచాయితీల లేఅవుట్లలో ఒకటై ఉంటే ఎలాంటి ఇబ్బందులు లేవని, తేడా ఉంటే తప్పకుండా అలాంటివాటి అనుమతులు రద్దుచేస్తామని మండల పంచాయితీ అధికారి సుభాష్ చంద్రబోస్ అన్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్తం!

● భీమ్‌గల్ మున్సిపాలిటీలో కంపు కొడుతున్న కాలనీలు
● పట్టించుకోని అధికారులు



రెండో వార్డులో రోడ్డుపైనే నిలిచిన మురికినీరు

భీమ్‌గల్‌రూరల్, ఏప్రిల్ 7: సంవత్సరానికి సుమారు 2కోట్ల ఆదాయం ఉన్న భీమ్‌గల్ మున్సిపాలిటీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. భీమ్‌గల్ పురపాలక సంఘం పరిధిలోని 12 వార్డుల్లో సరైన డ్రైనేజీలు లేక పరిసరాలు కంపుకొడుతున్నాయి. మున్సిపాలిటీలో సిబ్బంది ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. ఆరు నెలలు కావస్తున్న ఇప్పటి వరకు దోమలనివారణకు పాంపింగ్ చేయ్యక పోవడంతో దో మలు, ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. మున్సిపాలిటీ ఛైర్మెన్ మాత్రం నెలలో ఒక్క సారి కూడా మున్సిపాలిటీ మెట్లు ఎక్కడం లేదని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు తమ వార్డుల్లో కనీసం మురికి కాల్వలు కూ డా శుభ్రం చేయడం లేదని వాపోతున్నారు. భీమ్‌గల్ పట్టణంలోని 2 వార్డులో బాబాపూర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కనే మురికి కాల్వ లేకపోడంతో మురుగునీరు రోడ్డుపైకి వచ్చి ప్రవహిస్తోంది. మురికికాల్వ లేకపోవడంతో కాలనీవాసులు మున్సిపల్ సిబ్బందికి పలుమా ర్లు మొరపెట్టుకున్నా డ్రైనేజీని ని ర్మించంలేదని వాపోతున్నారు. మురికినీరు పోవడానికి డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో కాలనీవాసులు స్వయంగా ఒక గుంతను తీసి అందులోకి మురికి నీరును వదులుతున్నారు. మురికి నీరు నిల్వ వుండడంతో దోమల బెడద ఎక్కువగా వుందని, మురుగునీరు వాసనతో ఇళ్ల లో వుండ లేక పోతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఇంటి పన్ను వసూలు చేసే అధికారులు సమస్యల ను మాత్రం పట్టించుకోవడం లేదని మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో ఉన్న సమస్యలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

జేసీఐ ఇందూరు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

పెద్దబజార్, ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జేసీఐ నిజామాబాద్ ఇందూరు ఆధ్వర్యంలో ఆదివారం ఇండియన్ రెడ్‌క్రాస్‌లో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూర్వ జోన్ ఉపాధ్యక్షుడు విజయ ఆనంద్ హాజరై 45వ సారి రక్తదానం చేశారు. జేసీఐ అధ్యక్షుడు మనోజ్‌కుమార్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ఈ రక్తం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చి రక్తదానం చేసి విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీధర్, నరేందర్‌స్వామి, అశోక్, భూపతి, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మొద్దు



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

మోపాల్,ఏప్రిల్ 7: రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముకుని మోసపోవద్దని ప్రాథమిక సహకార సంఘం అధికారులు రైతులకు సూచించారు. ఆదివారం బోర్గాం(పి) సొసైటీ ఆధ్వర్యంలో ఠాణాకుర్దు, బోర్గాం (పి) గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ అధికారులు, కార్యదర్శి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని మధ్యదళారులకు అమ్మి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఈ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల పాల్గొన్నారు.

బస్టాండ్‌లో సీసీ కెమెరాలకు అడ్డంగా బోర్డులు



ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ కెమెరాలకు అడ్డంగా ఉన్న బోర్డులు



ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ కెమెరాలకు అడ్డంగా ఉన్న బోర్డులు

ఆర్మూర్‌టౌన్ , ఏప్రిల్7: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దానికి ఎదురుగా పలు ఛానళ్లలో వచ్చే సీరియల్‌ల అడ్వర్‌టైజ్‌మెంట్ బోర్డులను ఏర్పాటు చేయడంతో సీసీ కెమెరాలు సగభాగం మాత్రమే పని చేస్తున్నాయి. వారంలో ఒక సారి బస్టాండ్ ప్రాంతంలో ఎవరిదో ఒకరిది దొంగతనం జరుగుతోంది. అట్టి దొంగను పట్టుకోవాలంటే సీసీ కెమెరాల్లో ఏర్పడే పరిస్థితి లేకుండా పోయింది. అలాగే మున్సిపల్ పరిధిలో ఓ వార్డులో నివాసం ఉంటున్న ఓ పెద్దవిడా జీవితంపై విరక్తి చెంది చనిపోతానని చెప్పి బస్టాండ్‌కు వచ్చి బస్సులో వెళ్లిపోయింది. కానీ ఏ బస్‌లో వెళ్లిందో చూడటానికి అక్కడున్న సీసీ కెమెరాలో పరిశీలిస్తే బస్టాండ్‌కు వచ్చినట్టు కనబడుతోందని ఏ బస్సు ఎక్కిందో ఇంకో సీసీ కెమెరాల్లో బస్‌బోర్డు కనబడడంలేదు. సీసీ కెమెరాకు అడ్డంగా ఉన్న అడ్వర్ టైజ్‌మెంట్ మాత్రమే కనబడుతుంది. ఇప్పటి కైనా సీసీ కెమెరాలకు అడ్డంగా ఉన్న బోర్డులను తొలగించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటులో జాప్యం.

మున్సిపల్ పరిధిలో నిత్యం క్రైం రేటు పెరుగుపోతుంది. ప్రతీ వార్డులో జరుగుతున్న సంఘటనల దృష్ట్యా సీసీ కెమెరాల ఏర్పాటుకు రాజకీయ నాయకులు, వ్యాపారస్థులు, కుల సంఘాల నాయకుల ముందుకు రాకపోవడంతో జాప్యం జరుగుతుంది. ప్రతీరోజు ఏదో ఒక చోట వాహనం దొంగతనం, చైన్‌స్నాచింగ్, సెల్‌ఫోన్ దొంగతనం, తాళం వేసిన ఇండ్లలో చోరీ ఇలా చెప్పుకుంటు పోతే ఇంకా ఎన్నో ఎన్నెన్నో జరుగుతునే ఉన్నాయి. ఇన్ని జరిగిన ప్రధాన కూడలిల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కొన్ని పని చేస్తుండగా మరికొన్ని మరమ్మతులు చేయాల్సి ఉంది. ఇప్పటికైనా సీసీ కెమెరాల ఏర్పాటుకు మున్సిపల్‌లో బడ్జెట్‌ను కేటాయించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

భయాందోళనకు గురవుతున్నాం..

ఇటీవల తెల్లవారు జామున 3గంటల ప్రాంతంలో ముగ్గురు దొంగలు బైక్‌ను దొంగిలించడానికి రావడంతో అప్పుడే మెలుకువ కావడంతో కేకలు వేయడంతో దొంగలు పారరాయ్యరు. ఎప్పుడు ఎవరు దొంగతనానికి వస్తారోనని భయాంధోళనకు గురవుతున్నాం. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నాం.

- కుకునూర్ లింగన్న, హుస్నాబాద్‌గల్లీ, ఆర్మూర్

నిజామాబాద్ జిల్లాలో ఎత్తిపోతల నిర్వహణ భేష్

● రైతులను అభినందించిన ముథోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్
● వన్నెల్(కె) ఎత్తిపోతలను పరిశీలించిన ముథోల్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు



వన్నెల్(కె) ఎత్తిపోతలను పరిశీలిస్తున్న ముథోల్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు

నందిపేట, ఏప్రిల్7: నిజామాబాద్ జిల్లాలో ఎత్తిపోతల పథకాల నిర్వహణ బేషుక్కా ఉందని నిర్మల్ జిల్లా ముదోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ అన్నారు. ఆదివారం నందిపేట మండలంలోని వన్నెల్(కె) ఎత్తిపోతల పథకాన్ని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డితో కలిసి ముదోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్, అక్కడి రైతులతో సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. లిఫ్టుల నిర్వహణలో రైతులు, ఇరిగేషన్ అధికారుల సమన్వయం బాగుందని, ఇందులో రైతులను అభినందించక తప్పదన్నారు. ఎత్తిపోతల నిర్వహణ, వినియోగం, పనితీరు, రైతుల పాత్ర గురించి స్థానిక రైతులతో అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా అయకట్టు ఎంత ఉండాలి, నీటిని ఎలా వాడుకోవాలి, ఏ సందర్భంలో పంటలకు నీటిని అందించాలని, ఏలా అందించాలి అని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ స్థానిక రైతులకు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. మరమ్మత్తుల నిర్వహణకు డబ్బులు ఏలా పోగు చేస్తారు, సభ్యత్వం ఏలా తీసుకోవాలి, ఎవరిని తీసుకోవాలి అనే ప్రశ్నలను ఆయన నివృత్తి చేసుకున్నారు. ముందుగా గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న శివాలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, స్థానిక నాయకులు లింగారెడ్డి, అబ్బి గంగారాం, కాటిపల్లి గంగారెడ్డి, సురేంధర్ , రైతులు తదితరులు ఉన్నారు.



వన్నెల్(కె)లో రైతుల సమావేశంలో
మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

పశువులకు అందని బీమా పథకం



గ్రామంలోని పశువులు



పాలు విక్రయిస్తున్న రైతు

డొంకేశ్వర్ ఏప్రిల్ 7: ఆర్థికంగా వెనుకబడిన రైతులకు అండగా నిలిచేది పాడి పరిశ్రమ ఒక్కటే. పాడి పరిశ్రమపై ఆధారపడిన ఎన్నో కుటుంబాలకు నిరాశే మిగులుతుంది. లక్షలు ఖర్చు చేసి పశువులను తెచ్చి ఆర్థికంగా అభివృద్ధి పొందాలనే అనుకొనే వారికి సవాలుగా మారింది. లక్షలు విలువ చేసే గేదేలు మృత్యువాత పడుతున్న వాటికి బీమా కరువైంది. పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా బీమా పథకం 2017-18 సంవత్సరంలో పశువులకు అందిన బీమా ఇప్పటి వరకు అందలేదు. గేదే, చనిపోతే బీమా పథకం ద్వారా రైతుకు చనిపోయిన పశువు ఖరీదును బట్ట ప్రభుత్వం రైతుకు డబ్బులను చెల్లిస్తోంది. అటువంటి ఏడేళ్లు గడుస్తున్న ఇప్పటి వరకు రైతులకు ఎటువంటి బీమా పథకం అందకపోవడంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. లక్షలు విలువ చేసే మూగజీవాలను కోల్పోయి ఆర్థికంగా నష్టపోతున్నారు. ఓ పక్క పశువులకు సీజనల్ వ్యాధులు బారిన పడి అనారోగ్యానికి గురై మృత్యువాతప డుతున్నాయి. అలా మృతి చెందిన గేదేలకు గత ప్రభుత్వ హయాంలో అనుకొని సంఘటనతో మృతి చెందిన గేదేలకు పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా బీమా పథకం పాడి రైతులకు నష్టపరిహారం అందేది. ఈ పథకం ప్రతీపాడి రైతు పశుబీమా కోసం 34శాతం ప్రీమియం చెల్లించాలి. 66శాతం ప్రీమియం చెల్లించి పశుప్రమాదం లేదా సహజ మరణం ద్వారా మృతి చెందితే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించేది. ఈ పథకం కింద పశువు చనిపోయిన 30నుంచి 45రోజుల్లోగా రైతుకు నష్టపరిహారం రైతుకు అందేది. అయితే పశువులు వందల సంఖ్యలో చనిపోతున్నప్పటికీ బీమా పథకం అమలు లేకపోవడంతో పాడి రైతులు నష్టపోతున్నారు. పశుబీమా పథకం అమలులో ఉంటే ప్రమాదం మృతి చెందిన పశువులకు రైతులకు ఎంతో అసరగా ఉండేదని పలువురు పాడి రైతులు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు మేలు చేసే ఈ పథకం కనుమరు గైందని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో వందల సంఖ్యలో పశువులు సీజనల్ వ్యాధులతో అనుకొని సంఘటనలతో మృత్యువాత పడుతున్నాయి. పాడి రైతులకు ఈ బీమా పథకం అములో ఉంటే పాడి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో బీమా పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 2017-18వరకు కొనసాగించింది. పాడి రైతులకు మేలు చేసే ఈ బీమా పథకం రైతులకు అందక ఏడేళ్లు గడుస్తుంది. పాడి రైతులకు మేలు చేసే పశుక్ బీమా పథకాన్ని నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పభు త్వమైన పాడి రైతులపై మమకారంతో బీమా పథకాన్ని అందించాలని రైతులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌తోనే సర్వతో ముఖాభివృద్ధి

● నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

డిచ్‌పల్లి,ఏప్రిల్ 7: గడిచిన పదేళ్ల కాలంలో నిజామాబాద్ ఎంపీగా పనిచేసిన ధర్మపురి అర్వింద్ భాజపా కేంద్రంలో అధికారంలో ఉన్న జిల్లా అభివృద్ధికి చేసింది శూన్యమని కాంగ్రెస్ తోనే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్ శివారలో గల ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన బంజరాల జిల్లా ఆత్మీయ సమ్మేళనానికి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 100రోజుల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాడంతో పాటు రాహుల్ గాంధీ తుక్కు గూడ సభలో ఇచ్చిన హామీలను నేరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరలో కులగణన చేయడం జరుగుతుందని దీంతో జనభా ప్రతిపాదికన ఆయా కులాలకు లబ్ది చేరుతుందన్నారు. మోదీ పదేళ్ల కాలంలో 2కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశరన్నారు. జిల్లా కేంద్రంలో రైతుల రుణా మాఫీ కోసం ఎంపీ ధర్మపురి అర్వింద్ ధర్నా చేయడం సబబు కాదన్నారు. తెలంగాణ లో రైతుల రుణామాఫీ కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2014లో రూ.50 ఉన్న పెట్రోల్ ధర 2024 లో 100రూ.దాటించిన ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. కేసీఆర్ కూడా గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో నిరుపేదలకు ఒక్క ఇళ్లుకూడా నిర్మించలేదన్నారు. ఎమ్మెల్యే డా.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం నీళ్ల తేవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని పైపులు వేసి ప్రాజెక్టు పూర్తి చేయకుండా నిర్వీర్యం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు పనుల ను త్వరగా పూర్తి చేసి రైతుల పంటలకు నీరు అందిస్తామని, కాళేశ్వరం 21 ప్యాకేజీ కమిషన్ల కక్కుర్తి వల్లే పూర్తి చేయాలేక పోయర న్నారు. రాబోవు రోజుల్లో ప్రాజెక్టు పనులను పూర్తి చేసి చివరి ఆయకట్టు రైతులకు సాగు నీరు అందిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభు త్వ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపరిచి కార్పొరేట్ వైద్యం ప్రజలకు అందించేల చర్యలు తీసుకుంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల రోజు గిరిజనులం త పనులు పక్కన బెట్టి ఓటు వేయాలని కోరారు. గిరిజన ఓట్లు కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో నే గిరిజన తాండలు, పక్క ఇళ్ల నిర్మాణం, రహదారుల నిర్మాణాలు జరిగా యని, ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిం దని, గులాబీ పార్టీ చొక్కలు కనుమరుగు అయ్యాయని అన్నారు. గిరిజన కుటుం బాల్లో ఎంతో మంది ఉన్నత స్థాయి లో రాణిస్తున్నరని, వ్యవసా యంలో సైతం ముందంజలో ఉన్నరని అన్నారు. రాబోవు రోజుల్లో జిల్లాలోని గిరిజనులు రాజకీయాల్లోకి రావాలని, సామాజిక మార్పు అవసరమని పేర్కొన్నారు. నిజా మాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే డా.భూప తిరెడ్డి మాట్లాడుతూ.. 100రోజుల్లో 6గ్యారెంటీల అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ప్రజా పాలన ద్వార నిరుపేదలకు విద్యుత్ బిల్లులు మాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో 99శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీ వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పలు మండలాల బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు. మోపాల మండల పరిషత్ అధ్యక్షురాలు లత ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి కాటిపల్లి నగేశ్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, కార్పొరేషన్‌ల చైర్మన్‌లు ఇరవత్రి అనిల్, అన్వేశ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, తారచంద్ నాయక్, బలరాం నాయక్, గడుగు గంగాధర్, చాంగు బాయి, శేఖర్ గౌడ్,బాగిర్తి బాగారెడ్డి, కంచెట్టి గంగాధర్, గ్రామాల బంజార సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి

మోదీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలి



సిరికొండలో మాట్లాడుతున్న ఎంపీ ధర్మపురి అర్వింద్

సిరికొండ ఏప్రిల్ 7 : పదేండ్ల ఎన్డీయే పాలనలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని బీజేపీ అభ్యర్థి ఎంపీ ధర్మపురి అర్వింద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిరికొండ, ధర్పల్లి మండలాలకు చెందిన బూత్ స్థాయి కార్యకర్తల ఎన్నికల సన్నాహ సమావేశాన్ని ఆదివారం సిరికొండలో భారతీయ జనతాపార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పదేండ్ల ఎన్డీయే పాలనలో కరోనా మహమ్మరిని పారద్రోలడంలో నరేంద్ర మోదీ చొరవ వల్ల వ్యాక్సిన్ తయారు చేసి దేశ ప్రజలతో పాటు ప్రపంచ దేశాల ప్రజలకు అందజేయడం జరిగిందని వివరించారు. వైకుంఠధామాల నిర్మాణం చేయడానికి సైతం కేంద్ర ప్రభుత్వమే నిధులు సమాకూర్చిందన్నారు. బీజేపీ జిల్లా ఇన్‌చార్జీ వెంకటరమణి, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, ధర్పల్లి మాజీ జడ్పీటీసీ సభ్యులు కర్క గంగారెడ్డి, రామస్వామి, ప్రాజెక్టు రామడుగు మాజీ ఎంపీటీసీ సభ్యులు గౌడ్, బీజేపీ సిరికొండ, ధర్పల్లి మండలాల అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, గంగారెడ్డి డాక్టర్ శ్రీనివాస్, రామస్వామి, సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బూటకపు హామీలు, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

మోర్తాడ్, ఏప్రిల్7: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలు, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆదివారం మోర్తాడ్ శివారులోని ఓ పంక్షన్‌హాల్‌లో మోర్తాడ్; కమ్మర్‌పల్లి, ఏర్గట్ల మండలాలకు చెందిన కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ నాయకులను ప్రజలు తరిమికొట్టే ప్రయత్నం దగ్గరలోనే ఉందని బాజిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన అభ్యర్థులను డమ్మి చేసి ఓడిన వ్యక్తిని అందలం ఎక్కించడం ప్రజాస్వామ్యాన్ని అవమానపర్చడమేనని అన్నారు. జిల్లాలో ఎక్కడకు వెళ్ళిన తన పట్ల పాజిటివ్‌గా ఉందని ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్‌రూరల్‌లో పనిచేసిన అనుభవం, ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయని, నన్ను ఎంపీగా గెలిపిస్తే ఐదేళ్ల మీ సేవకుడిగా పని చేస్తానని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. జగిత్యాల ప్రజలు నేను స్థానికుని కాకున్న నాకే ఓటు వేస్తారని తెలిపారని అన్నారు. జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న ఈ ప్రాంతానికి చేసిందేమిలేదని, కనీసం నిధులు కూడా కేటాయించలేదని బాజిరెడ్డి ఆరోపించారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలు కూడా అర్వింద్‌కు మళ్ళీ ఒక సారి గట్టిగా బుద్ధి చెబుతారని అన్నారు. ఎంపీగా ఉన్న అర్వింద్ ఏ రోజు కూడా గ్రామాలలో ప్రజల వద్దకు వచ్చి సమస్యలను అడిగితెలుసుకొలేదని, నిధులు కూడా మంజూరు చేయలేదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ బాజిరెడ్డి గోవర్ధన్ 40ఏళ్ళ సుదీర్ఘ అనుభవం ఉన్న రాజకీయ నాయకుడు అన్నారు. పార్లమెంట్ పరిధిలో మూడవ వంతు నియోజకవర్గాల్లో ఆయన ప్రాతినిధ్యం వహించారని అన్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ సమస్యలు వస్తే వెనక్కిపోయేవాడు కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 120రోజులు వచ్చిన హామీలు అమలు చేయడంలేదని అన్నారు. ఉచిత విద్యుత్ అందరికి అని చెప్పి కొందరికే చెప్పారని, ఉచిత సిలిండర్ పథకం సరిగ్గా అమలుకాలేదని, ఇప్పటికీ వినియోగదారులు పూర్తి డబ్బు చెల్లించి సిలిండర్ తెప్పించుకుంటున్నారన్నారు.ఎంపీగా గెలిచి కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్న కూడా ఐదేళ్లు అవుతున్న పసుపుబోర్డు తీసుకురాలేదని అలాంటి వారికి ఓటు ఎందుకు వేయాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ సమావేశంలో మూడు మండలాల ఎంపీపీ అధ్యకులు, జడ్పీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీసభ్యులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి

పేద విద్యార్థుల చదువులకు అండగా ఉంటా



మాట్లాడుతున్న ధన్‌పాల్

పెద్దబజార్, ఏప్రిల్ 7:తన ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థుల చదువులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని పట్టణ వైశ్య సంఘంలో ఆర్యవైశ్య గ్రాడ్యుయేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిక్సూచి 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దిక్సూచి పేరుతో యువతకు దిశ నిర్దేశం చేస్తూ యువతలో ప్రతిభను వెలికితీయడం కోసం వారికి ఉపాధి అందించే లక్ష్యంతో యువతకు ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్, జాబ్‌మేళా నిర్వహించి ఉద్యోగ కల్పన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు పిల్లల భవిష్యత్తుపైన పై చదువుల కోసం ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నవీన్‌కుమార్, సాయి కిరణ్, బీజేపీ కార్పొరేటర్లు మమత ప్రభాకర్, జిల్లా నాయకుడు లక్ష్మినారాయణ, పవన్, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

● హిందూ ధర్మాన్ని రక్షించడంలో ప్రతీ హిందువు పాత్ర ఉండాలి

పెద్దబజార్:హిందూ ధర్మాన్ని రక్షించడంలో ప్రతీ హిందువు పాత్ర ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం నగరంలోని లలితనగర్ ఫేస్-2 శ్రీలలితాదేవి సొసైటీ ఆధ్వర్యంలో ఉమామహేశ్వర గణేష్ మండలి షెడ్డును ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి నిర్లక్ష్యంతో పాలనను గాలికి వదిలి తెలంగాణను దోచుకున్నారని అన్నారు. మున్సిపల్‌లో ఉన్న అన్ని సమస్యలపైన దృష్టి పెడతానని త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజేందర్,దిలీప్‌కుమార్,గిరీష్, రమణ, బీజేపీ నాయకులు మమత, నారాయణ, పవన్, కృష్ణ, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన చంద్రునాయక్



కాంగ్రెస్‌లో చేరిన చంద్రునాయక్

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 7:ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రునాయక్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు వంద మంది బంజారా సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగర శివారులోని బృందావన్ గార్డెన్‌లో జరిగిన జిల్లాస్థాయి బంజారా ఆత్మీయ సమ్మేళనంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తదితరుల సమక్షంలో చంద్రునాయక్ కాంగ్రెస్‌లో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడిగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా చంద్రునాయక్ పనిచేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని చంద్రునాయక్ తెలిపారు.

పెరిగిన కరువు భత్యం బీడీ కార్మికులకు అమలు చేయాలి

● ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జేపీ డిమాండ్



మాట్లాడుతున్న ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు

డిచ్‌పల్లి, ఏప్రిల్ 7: బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం (వీడీఏ) ఏప్రిల్ నెల నుంచే కార్మికులందరికి ఆయా బీడీ యాజమాన్యాలు అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జేపీ గంగాధర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన డిచ్‌పల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ.. రూ. 11.30 పైసలు ఒక హాజరు బీడీలకు పెరిగిందని వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. చాటన్, ప్యాకర్స్, బట్టి వాలకు కరువు భత్యం అమలు పర్చాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో ఐఎఫ్‌టీయూ నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిరావాలి

ధర్పల్లి, ఏప్రిల్ 7:మండల కేంద్రంలోగల తెలంగాణ తల్లి విగ్రహం నుంచి గురడిరెడ్డి కళ్యాణ మండపం వరకు నిర్వహించే పాదయాత్రకు బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని ఎంపీపీ సారిక హన్మంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11గంటలకు బీఆర్ఎస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ పాదయాత్రకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాదయాత్రలో పాల్గొనాలని అన్నారు. అనంతరం కళ్యాణ మండపంలో జరిగే కార్యకర్తల సమావేశానికి రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులకు బాజిరెడ్డి గోవర్ధన్ దిశ నిర్దేశం చేస్తారని అన్నారు. గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుండాలని గడిచిన పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధే ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సీఎం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కొక్కెర భూమన్న

ఆర్మూర్‌రూరల్, ఏప్రిల్7: రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కొక్కెర భూమన్నకు కాంగ్రెస్ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొక్కెర భూమన్న మాటాడుతూ రాష్ట్ర పరిస్థితులపై సీఎంతో చర్చించి రాబోయే ఎంపీ ఎన్నికల్లో రాష్ట్రంలో పర్యాటించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

పీఈటీలకు టీఏ, డీఏ చెల్లించాలి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 7: పదవ తరగతి మూల్యాంకనంలో స్పెషల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు టీఏ, డీఏ చెల్లించాలని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఇతర ఉపాధ్యాయులతో సమానంగా మూల్యాంకన విధులు నిర్వహిస్తున్న పీఈటీలకు టీఏ, డీఏ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, రాజేశ్,నవ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

పెర్కిట్, ఏప్రిల్7: ఆర్మూర్ పట్టణంలో మోడల్‌లో ప్రవేశాలకు గాను ఆదివారం విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పట్టణంలోని మోడల్ స్కూల్, జడ్పీహెచ్‌ఎస్ బాలుర, జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలలో 100సీట్లకు గాను 700విద్యార్థులు పరీక్ష రాశారు.

మోడల్ పాఠశాలలో చేరగోరే విద్యార్థులకు ప్రవేశ పరీక్ష

నవీపేట,ఏప్రిల్7: మండల కేంద్రంలో ఆదివారం మోడల్ పాఠశాలలో చేరగోరే విద్యార్థులకు స్థానిక పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ తెలిపారు. 2024-25విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు ఆన్‌లైన్‌లో 204మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 113మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఇందల్వాయి, ఏప్రిల్ 7: డిచ్‌పల్లి సబ్ డివిజన్ పరిధిలోని 33కేవీ రాంపూర్ విద్యుత్ లైన్‌ల మరమ్మతులు ఉన్న కారణంగా సోమవారం ఉదయం 6 గంటల నుంచి 12గంటల వరకు ఎల్లారెడ్డిపల్లి, గౌరారం, అన్సాన్‌పల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ జి.శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

ఆరోగ్యంగా ఉండాలంటే కాలినడక ముఖ్యం

పెద్దబజార్, ఏప్రిల్ 7:ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యంగా ఉండాలంటే కాలినడక ముఖ్యమని ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు, వైద్యులు దామోదర్‌రావు, శ్రీశైలంలు అన్నారు. ఆదివారం నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్నింగ్ వాకర్స్‌కు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షుగర్ వ్యాధి, గుండె వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతిరోజు తీసుకునే ఆహారంలో జంక్ ఫుడ్ కాకుండా ఆరోగ్యకరమైన ఆహారాన్ని సరైన సమయంలో తీసుకొని జీవనశైలి విధానంలో మార్పుచేసుకొని ప్రతిరోజు వ్యాయామం చేయడంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గించుకొని యోగా, ప్రాణాయం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం మార్నింగ్ వాకర్స్‌లకు అంబలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర సలహాదారులు డాక్టర్ రవీందర్‌రెడ్డి, వైద్యులు జీవన్‌రావు, హరీష్‌స్వామి, నీటి రాంచందర్, జలగం తిరుపతిరావు, బండారి సుజాత, నాగమోహన్, వినోద్‌కుమార్ గుప్త, ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఏలో విద్యార్థుల చేరిక



ఏఐఎస్ఏలో చేరిన విద్యార్థులు

నిజామాబాద్‌అర్బన్,ఏప్రిల్ 7:వివిధ జిల్లాకు చెందిన ఏబీపీఎస్‌యూ నాయకులు ఆదివారం ఏఐఎస్ఏలో చేరారు. నగరంలోని ఏఐఎస్ఏ కార్యాలయంలో నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన ఏబీపీఎస్‌యూ విద్యార్థి నాయకులు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నైనాల శక్తిమూర్తి, రమేష్‌రాజాల ఆధ్వర్యంలో ఏఐఎస్ఏలో చేరారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఏ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయికరణం చేస్తోందని వారు అన్నారు. జిల్లా నూతన అధ్యక్షురాలిగా మేఘన, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జ్వాలా, జిల్లా ఉపాధ్యక్షురాలిగా అపూర్వ, జిల్లా సహాయ కార్యదర్శిగా హర్షిత, జిల్లా కోశాధికారిగా తనుశ్రీ, జిల్లా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులు ప్రశాంత్, నర్సింలు, నాగరాజు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు జగదాంబమాత ఆలయ వార్షికోత్సవం

నిజామాబాద్ రూరల్, ఏప్రిల్, 7: రూరల్ మండలం మల్కాపూర్ తండాలోని జగదాంబమాత సేవాలాల్ మహరాజ్ ఆలయ వార్షికోత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతున్నాయి. రెండు రోజులపాటు జరగనున్న ఈ ఉత్సవాలు సోమ, మంగళవారాలు జరగనున్నాయి. బంజారాల ఆరాధ్యదైవం పౌర్ణదేవికి చెందిన బాబురావ్‌మహారాజ్ చేతుల మీదుగా ఈ ఉత్సవాలు నిర్వహించనున్నారు. చివరి రోజు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌లు ఈ ఉత్సవాల్లో పాల్గొననున్నట్లు నిర్వాహక కమిటీ అధ్యక్షుడు మున్నీ నాయక్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలయ్య

సిరికొండ మార్చి 7 : శనివారం రాత్రి పోత్నూర్ సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన దాసరి బాలయ్య గాయపడ్డాడు. ఎస్సై రమేష్, గ్రామస్తులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన దాసరి బాలయ్య శనివారం రాత్రి పెద్దవాల్గోట్ నుండి పోచంపాడు వెల్తుండగా మోటర్ బైక్ నుండి గాయడినట్లు చెప్పారు. ప్రస్తుతం చికిత్సా పొందుతున్నారని సమాచారం.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నవీపేట,ఏప్రిల్7:మండల కేంద్రంలో ఇటీవల పునర్ నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 11నుంచి 13వరకు జరిగే విగ్రహ, యంత్ర, ధ్వజ, శిఖర ప్రతిష్ఠాపన ఉత్సవాలకు హాజరు కావాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ఓ శుభ కార్యానికి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు.ఉత్సవాలకు తాను తప్పకుండా హాజరవుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, మాజీ ఉప సర్పంచ్ కరిపె మల్లేష్, వీడీసీ సభ్యులు మోస్రా సాయిరెడ్డి, రాము, గోపాల్, ఎన్ఎన్‌రెడ్డి, తదితరులున్నారు.

ఠారెత్తిస్తున్న ఎండలు

● పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ● ఆదివారం 42.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 7: జిల్లాలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడులేని విధంగా ఏప్రిల్ నెలలోనే బానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. బానుడి ప్రతాపానికి ప్రజలు రోడ్లపైకి వచ్చేందుకు జంకుతున్నారు. మధ్యాహ్నం 11గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఆదివారం ఏర్గట్లలో 42.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కాగా, డిచ్‌పల్లి మండలం కొరట్‌పల్లిలో 42.4, కమ్మర్‌పల్లిలో 42.4, ఎడపల్లిలో 42.1, జక్రాన్‌పల్లిలో 42.1, కోటగిరిలో 42 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఆదివారం జిల్లాలోని 33 చోట్ల 40 డిగ్రీలకు పైగా గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదయ్యాయి. శనివారం 41.3 గరిష్ఠ, 27.6 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, శుక్రవారం 41.7/27.4 గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గురువారం 41.3/27.5, బుధవారం 40.9/27.1, మంగళవారం 41.2/25.6, సోమవారం 40.4/27.4 గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.155	రూ.225	రూ. 265
వెన్‌కాబ్(కిలో)	రూ.160	రూ.235	రూ. 275

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.72,200	రూ.66,600	రూ.835

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : ఫ్యామిలీ స్టార్ (10.30, 3.40, 7.05, 10.30)
స్ర్కీన్-2 : గాడ్జిల్లా అండ్ కాంగ్ (3డీ) (తెలుగు) (11.00, 1.40)
: గాడ్జిల్లా అండ్ కాంగ్ (3డీ) (ఇంగ్లీష్) (4.20, 10.00)
: మంజుమ్మల్ బాయ్స్ (7.00)
స్ర్కీన్-3 : టిల్లు స్క్వేర్ (10.35, 7.45, 10.45)
: ఫ్యామిలీ స్టార్ (1.35)
: భరతనాట్యం (5.00)
స్ర్కీన్-4 : మంజుమ్మల్ బాయ్స్ (10.35, 10.20)
: టిల్లు స్క్వేర్ (1.35)
: ప్రాజెక్ట్-జెడ్ (4.35)
: క్రూ (హిందీ) (7.30)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : ఫ్యామిలీ స్టార్ (10.25, 1.30, 4.35, 7.40, 10.45)
స్ర్కీన్-2 : టిల్లు స్క్వేర్ (10.45, 1.40, 7.35, 10.30)
: గాడ్జిల్లా అండ్ కాంగ్ (4.50)
స్ర్కీన్-3 : గాడ్జిల్లా అండ్ కాంగ్ (1.40)
: టిల్లు స్క్వేర్ (4.40)
: మంజుమ్మల్ బాయ్స్ (7.30, 10.40)

దేవి : టిల్లు స్క్వేర్ (11.15, 2.15, 6.15, 9.15)
లలితమహల్ : ఫ్యామిలీ స్టార్ (11.15, 2.15, 6.15 9.15)
నటరాజ్ : ప్రాజెక్ట్-జెడ్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : మంజుమ్మల్ బాయ్స్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్